త్రిపుర సుందరీ శతకము

13533

త్రిపురసుందరీశతకము

ఇయ్యది

శ్రీరాజా వత్సవాయ తిమ్మజగపతిమహారాజులుగారి

రాజధానియగు

శ్రీమత్పెద్దాపురపు కాపురస్థులైన

చల్లా కామకవిరాడ్బహద్దరుగారి కుమారుఁడు

కవిజనవిధేయుఁడు

వేంకటరామయ్యచే

రచియింపఁబడి

కాకినాడ

శ్రీ సావిత్రీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1920

దీనివెల 0—4—0.

శుభమస్తు.

త్రిపురసుందరీశతకము.

శా॥ శ్రీమత్సంకరుడాయుమన్ గరుణచె స్వీయార్ధశారీరమం
దామోదంబుననిల్పగంగయలుగ న్నాక్షేపమున్మాపగా
ప్రేమన్ గంగనుజూటమందునిడుచున్ బ్రీతాత్ములన్ జేయు నా
సోమాంకుండుకృపాకటాక్షమును వెజూపించిమంబ్రోవుతన్॥

వినాయకప్రార్థన.

మ॥ కరుణాపూరితవీక్షణుండు త్రిజగత్కల్యాణసంధాయి స
ద్గిరిజాముద్దులపట్టి విఘ్ననిచయాదత్యుండు విఘ్నేశ్వరుం
డురుపాపౌఘము బారదోలి సతతంబున్వేగ గృపాశాలియై
పరమానందముతోడవిఘ్నచయముల్ వారించిమంబ్రోవుతన్॥

సరస్వతీప్రార్థన.

ఉ॥ వాణిత్రిలోకపావనవిభాసురపంకజపాణి సద్గుణ
శ్రేణిజగత్త్రయైకఘనసృష్టికృదబ్జజురాణి సైకత
శ్రోణి వినీలపట్టదవిశుద్ధకచాలకవేణి నిత్యక
ళ్యాణి ననున్ సదామృదుతరాయతవాక్కులొసంగిబ్రోవుతన్॥

మ॥ అరుదారన్ ఘనచంపకోత్పలసువృత్తాస్తోకమత్తేభముల్
వరుసన్ నూతనచంపకోత్పలసుమవ్రాతాదిదామంబుల

ట్లురుభక్తిఁ సమకూర్చిమీకొనగగానుూహించుచున్నాడ సు
స్థిరతఁ జేకొనిబ్రోవుమీ త్రిపురహంత్రిసుందరి శాంకరీ ॥ 4

చంపకవృత్తమాల.

ధరవినుతాంగిలెయ్యవిభుదత్త బహాదరుసత్కితాబుచే
వరలెడు చల్లకామకవి బహాదరుగారికుమారుడఁ నన్నుఁ
విరివిగ లోకులందరును వేంకటరామయ్యయండ్రునొక్క న
త్తరుణమునందువేడుకొన తప్పక బ్రాణముగాచితీవు యా
తరుణమునందె శ్లోకములు తత్క్షణమె మరికొన్ని పద్యముల్
ధరనురచించినాడను గదాయని వానిని జేర్చినామన
స్ఫురణమెలర్పనీశతకముఁ రచియించితినీకొసంగితిఁ
స్థిరకరుణార్ద్రచిత్తమున జేకొనిబ్రోవుటగాకముందు యీ
ధరనికగల్గుబాధలను తధ్యముమృత్యుభయంబుమాన్పగా
తరుణముగాచియుండి సతతంబును పాలనసేయు మాశ్వరీ
స్థిరముగనమ్మినట్టి పదసేవకభక్తుడనౌటనింతగా
చొరవవహించికోరితిని చూచిక్షమాపణసేయుగావలెఁ
సురుచిరగాత్రియో త్రిపురసుందరిశాంకరిసర్వపావనీ ॥

శ్లోకములు.

శ్లో॥ శ్రీమత్సర్వజగత్పవిత్రపదరాజీవప్రభాశోభితే
త్రైలోక్యస్థితపూర్ణరాజ్యపదవీసింహాసనాధిష్ఠితే
పున్నాగాంబుజచంపకాదిసుమసత్సౌగంధికాంచత్కచే
కరుణాసాగరతావకీయశరణం కాళీప్రపద్యేధునా ॥

శ్లో॥ వైడూర్యాదిమహామణీగణకసత్కోటీరసంస్థాపితే
అష్టమ్యేందుకళావిరాజదళికస్థానప్రభాశోభితే
శీతాంశూద్భవచంద్రికామలరుచిస్మేరాననాబ్జాంచితే
కరుణాసాగర తావకీయశరణం కాళీప్రపద్యేదునా ॥ 7

శ్లో॥ పంకేజాతశిలాప్రకాశవిలసద్గండస్థలాలంకృతే
కేయూరాంగదచాపముద్గరలసచ్చాతుర్భుజాశోభితే
శ్రీతాటంకయుగప్రద్యోతమహాసూర్యేందుసన్మండలే
దారిద్రాంతకి తావకీయశరణంకాళీప్రపద్యేదునా ॥ 8

శ్లో॥ కర్ణాంచద్ఘనభూషనిందితలసత్కాదంబరీమంజరే
నాసాభూషణనిందితాఖిలసభోనక్షత్రమాలాంచితే
అంభోద్యుద్భవనూత్న విద్రుమరుచిన్యక్కారిదంతచ్ఛదే
దారిద్ద్రాంతకి తావకీయశరణంకాళీప్రపత్యేదునా ॥ 9

శ్లో॥ వక్త్రశ్రీదివిజప్రవాహవిచలన్మీనాభచక్షుద్వయే
చాంచవ్యాక్షియుగప్రతారితమృగీచంచత్కటాక్షాంచితే
కస్తూరాగరువీటికాఘనసుగంధాపూర్ణదిగ్మండలే
దారిద్ద్రాంతకి తావకీయశరణంకాళీప్రపత్యేధునా॥ 10

శ్లో॥ ఆద్యద్భానుసహస్రకాంతికలితేసద్యఃప్రసాదాంచితే
క్రోధాకారమహాంకుశాదికలితేక్రోధాత్మసమ్మర్దనే
శారీరారుణకాంతిపూరితఘనబ్రహ్మాండగోళాంచితే
దారిద్ద్రాంతకి తావకీయశరణం కాళీప్రపద్యేధునా ॥ 11

పద్యములు.

శా॥ శ్రీవాణీపతిముఖ్యసర్వసురసంసేవ్యాంఘ్రిపంకేరుహా
భావాతీతచరాచరాత్మకఘనబ్రహ్మాండసంరక్షకా
నీవేదిక్కనినమ్మియుంటినిగదా నీరేజపత్రేక్షణా
రావే నీదుకరావలంబనముచే రక్షింపవే శాంకరీ ॥ 12

శా॥ దేవాధీశ్వరి తావకీయకరుణాధీనత్వముం జెందుచుం
నీవేగానియితఃపరంబెరుగకే నీదివ్యసాహస్రినా
మావళ్యోత్తమకీర్తనప్రముఖసామ్రాజ్యంబుచేకొంటిగా
రావే నీదుకరావలంబనముచే రక్షింపవే శాంకరీ ॥ 13

శా॥ శ్రీవిద్యాత్మకసర్వభూతగణసంసృష్ట్యాదులం జేయుచుం
ఏవేళన్ నిజభక్తరక్షణము నీహృత్పద్మమందుంచుచుం
భూవిఖ్యాతిగకల్పభూరుహముగాపోషించుచున్నావుగా
రావే నీదుకరావలంబనముచే రక్షింపవే శాంకరీ ॥ 14

శా॥ దేవీమిమ్ముపురాణదంపతులనుద్దేశించినామావళుల్
భావింపంగనువాంఛజెంది యితరవ్యాపారముల్ మాని నీ
సేవాతత్పరతన్ జరించుచును రాజీవాక్షినిన్ జేరితిన్
రావే నీదుకరావలంబనముచే రక్షింపవే శాంకరీ ॥ 15

శా॥ ఈవేళన్ ననుజూచిలోకులికముందేమౌనోయంచున్ భయా
రావంబుల్ దలగంగజేసిరటులన్ భ్రాంత్యుక్తి రాజెల్లునా
నీవుండన్ భయమెట్లుగల్గును భవానీ యో శివా శాంభవీ
రావే నీదుకరావలంబనముచే రక్షింపవే శాంకరీ॥ 16

శా॥ కాళీశ్రీయుత కాళిదాసుఁడయి నీ కారుణ్యతన్ సర్వభ
క్తాళిప్రక్రియ లోఘనత్వమును సంస్థాపించితే నిత్యన
త్కేళీలోలబహుప్రకారములనన్ గీర్తించితిన్ గాన యీ
వేళన్ నీదుకరావలంబనముచే వేగంగ రక్షింపవే॥ 17

శా॥ గౌరీత్వత్పదసేవ సేయు నెడ నిష్కాపట్యమున్ జూపుచున్
సారోదారమహాత్వమున్ గలుగు నీసహస్రనామావళీ
పారావారపరాయణుండనియునన్ బ్రార్థించితిన్ రక్షణా
ధారా నీదుకరావలంబనముచే ధన్యుండగాఁ జేయవే। 18

శా॥ భక్తుండన్ భవదీయదివ్యమహిమప్రస్తోత్రసంవర్ధనా
సక్తుండన్ తవపూర్ణసత్కృపభవత్సామ్రాజ్యధౌరేయతా
రక్తుండన్ జగదేకమాతనిను నెప్రార్థించితిన్ యాదిమా
శక్తీనీదుకరావలంబనముచే శక్తిన్ బ్రసాదింపవే ॥ 19

శా॥ పక్షీంద్రధ్వజబ్రహ్మరుద్రఘనవిభ్రాజత్త్రిమూర్త్యాత్మకా
దాక్షిణ్యాదిసమస్తసద్గుణమణీదక్షాధ్వరధ్వంసినీ
సాక్షాత్త్వావకదివ్యనామపదవీసామ్రాజ్యమున్ జెందితిన్
భిక్షాందేహికరావలంబనము సంప్రీతిన్ దయన్ సేయవే ॥ 20

మ॥ అమరాధీశులు నిన్ను గొల్వఁగను ప్రత్యక్షంబుగా వారికిన్
శ్రమలన్ బాయఁగఁద్రోచి సర్వసుఖముల్ సంప్రాప్తమౌనట్లుగా
విమలాంతఃకరణంబుచేత సురలన్ వేవేగ రక్షించితే
హిమవత్పుత్రికరావలంబనము దేహీయంటి దయసేయవే॥ 21

చ॥ నికరభవాబ్ధిలో మునిగినన్ గనలేకయె సంచరించుచున్
సకలమనుష్యజంతుచయసంకర యోనులబుట్టి పాపపం
చకఘనవహ్నిలోన ననిశంబు తపించెడి భూతజాలముల్
సుఖమును జెందరో త్రిపురసుందరి శాంకరి సర్వపావనీ॥ 22

చ॥ జగతిని సర్వలోకముల సంచలితాఖిల యోషితాళినెం
చగనిను బోటిభామినులు సాంద్రకృపావృత దేవతాధికుల్
విగతఘనాఘసంతతులు విశ్రుతకీర్తులు వేరు సర్వదా
సుగతినొసంగుమీ త్రిపురసుందరి శాంకరి సర్వపావనీ॥ 23

చ॥ రజత గిరీంద్రవాసిని పురాంతకరాణి మురారిభంజనీ
రజనిచరాంతకారఘన రాశివిలుంఠన సూర్యమండలా
త్రిజగదశేషభక్త జనమృత్యునివారణ తీవ్రమానజీ
వజనశుభంకరీ త్రిపురసుందరి శాంకరి సర్వపావనీ॥ 24

చ॥ వదనము వంచి నీ కెపుడు వందనముల్ బచరించుచున్ సదా
హృదితవపాదపంకజము లెల్లెడలన్ నెరనమ్మి సర్వ సం
పదలను జెందుచుండి భవవారిధి దాటగగోరువారికిన్
సుదినమదేకదా త్రిపురసుందరి శాంకరి సర్వపావనీ॥ 25

చ॥ అనిశము నీదు భక్తులకు హానిదలంచుచు నెల్లవేళలన్
మునివరపాలికిన్ సకలభూతచయంబునకున్ మదాంధతన్
వినయము లేక సర్వవిధ వేదన బెట్టుచునుండు రాకిన్
నునిశితభిద్గమా త్రిపురసుందరి శాంకరి సర్వపావనీ॥ 26

చ॥ ఘనమగునీటిలోపలసుఖంబుగనుండెడిమీనపాళితో
ననిశముభీతిచేవనమునందువసించుమృగేక్షణాళితో
గనుగొనిబోల్పగానసమముగావనియెంచగవచ్చునట్టి స
త్సునయనభూషితాత్రిపురసుందరిశాంకరిసర్వపావనీ॥ 27

చ॥ వరరుచిసంప్రకీరితసువర్ణసురత్నవికీర్ణభూషణాం
బరభుజశక్తిసంయుతవిభాసురదివ్యచతుర్భుజామనో
హరఘనచంపకాదికుసుమావృతనీలకచాలకానదా
సురుచిరగాత్రియౌ త్రిపురసుందరిశాంకరిసర్వపావనీ॥ 28

చ॥ హిమగిరివంశపావనిమహీసురరక్షణనిత్యసువ్రతా
సమహితశంభువామవపుషార్ధశరీరిణిసర్వమోహినీ
విమలసువర్ణవజ్రమణివిస్ఫురితోరుకిరీటశోభితా
సుముఖవరప్రదాత్రిపురసుందరిశాంకరిసర్వపావనీ॥ 29

చ॥ ఘుమఘుమకస్తురీతిలకకోమలచంపకపుష్పసాదృశో
త్తమఘననాశికావికచతామరపత్రవిశాలలోచనా
విమలమణీగణస్ఫురిత విశ్రుతకాంతికపోలయుగ్మ స
త్సుమసమగాత్రియౌ త్రిపురసుందరిశాంకరిసర్వపావనీ॥ 30

మ॥ స్థిరసామ్రాజ్యకనత్త్రిలోకపదవీసింహాసనారూఢభా
స్వరతేజఃప్రవికర్ణభానుకిరణాబాపూర్ణశారీరిణీ
కరుణాపూరితవీక్షణాశుభకరీకాళీయపర్ణాశివా
స్థిరతరజేకొనిబోత్రిపురమాత్రిపురహంత్రీసుందరీశాంకరీ॥ 31

మ॥ విలసత్కాంచనరత్నసంఘటిత సద్విఖ్యాతసన్మౌక్తికో
త్పలసూనావృతహారసంకలితసద్వక్షస్స్థలా కాంచనా
మలకేయూరగదాదిసాధనకరా మాంగల్యసుత్రాంచితా
జలజాతానన బ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 32

మ॥ వరచిద్రూపమహాగ్నికుండజనితా పాకారిముఖ్యామర
స్థిరసత్కార్యసముద్యతా మునిజనక్షేమంకరీ శాంభవీ
గురురాగాకృతిపాశబృందకలితా క్రోధాంకుశప్రజ్వలా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 33

శా॥ అద్వైతదైవతకార్యసంఘటన నిత్యోద్యోగసంక్రామితా
విద్యాహీననిజాప్తభక్తజనసద్విద్యాప్రదానాదరా
విద్యుత్కాంతినసుప్రభానిగమసంవేద్యాకృపావీక్షణా
తథ్యంబుగ్ మముబ్రోవుమీ త్రిపురహంతాసుందరీ శాంకరీ॥ 34

మ॥ వరచాంపేయసుమస్వరూప నిజశోభానాసికాదండసుం
దరకర్ణాంచితపుష్పమంచితలసత్కాదంబరీమంజరీ
అరుణాస్తోకవినూత్నవిద్రుమరుచివ్యాప్తాధరదంతచ్ఛదా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 35

మ॥ విలసత్పాశుపతాస్త్రనిర్దళితసద్విఖ్యాతదైత్యాధమా
జలజాతప్రముఖాఘకేంద్రవినుతైశ్వర్యాదిసంశోభితా
ఖలసంహారణశీలభక్తజనరక్షావ్యాప్తహృత్పంకజా
జలజాతాననబ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 36

మ॥ వరస్వావర్ణసుమాలికాచిత్రితకుసుంభాదివ్యవస్త్రావృతా
తరణీచంద్రమణిఃకీర్ణరశనాదామాభిరామాఘన
స్మరచాపేంద్రధనుస్స్వరూపవిలసజ్జానుద్వయీశోభితా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 37

శా॥ సాంద్రోదారపటీరహీరవిలసత్సత్కీర్తిదాక్షిణ్యవి
స్తారానిర్గుణనిష్కళాసుగతిసంధానాదరాసత్కృపా
క్షీరాంభోనిధిసర్వదేవగణసుక్షేమంకరీ శాంభవీ
ధీరామమ్ముంబ్రోవుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 38

మ॥ నిరవద్యానిరుపప్లవాకులసతీనిష్క్రోధనిస్సంశయా
నిరపాయాభయనాశనీమదవతీనిర్మోహమోహాంతకీ
నిరతక్రోధవినాశనీశుభకరీ నిష్కారణానిష్కళా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 39

మ॥ విలసచ్ఛ్రీఘనసారమిశ్రితల నద్వాటీసుగంధానిలా
మలభూభాగదిశావిభాసురసదామందస్మితోరుప్రభో
త్కలికామజ్జదశేషవైభవలసత్కామేశహృత్పంకజా
జలజాతాననబ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 40

ఉ॥ కారణకార్యరూప త్రిజగస్థితసర్వచరాచరాత్మకా
భైరవసేవితోరునిజపాదసరోజమిళిందమాని హృ
త్సారసనిత్యవాసశరదంచితచంద్రయశోవిరాజితా
మూఁడిపనోదనీ॥ త్రి॥ … … 41

ఉ॥ బాలశశాంకఫాలకటిభాసురసర్గవికారచేలభూ
పాలనలోలదానవవిభంజనదివ్యమహాస్త్రజాలదృ
గ్జాలవినిందితాఖిలనిశాటవనాటమృగాక్షిజాలశ్రీ
శూలివినోదినీ॥ త్రి॥ 42

చ॥ సకలసురారిసర్వబుధసంఘమునీంద్రత్రిలోకరక్షకా
ప్రకటసురారిదుష్టజనభంజనపూర్ణయశోవిరాజితా
నిఖిలసురేంద్రవందితవినిర్మలలోకహితాత్మవైభవా
సుఖవరదాయినీ॥ త్రి॥ 43

చ॥ నిరుపమరత్నకాంచన వినిర్మితనూత్నకిరీటశోభితా
స్థిరతరదివ్యదేహరుచిదీపితభూరిదిగంతరాళభా
స్వరసుమబాణభూతివిలసన్ముఖపంకజదివ్యవిగ్రహా
సురచిరగాత్రియో॥ త్రి॥ 44

చ॥ పరమపవిత్రసాంబశివప్రాణపదాత్మవినమ్రవల్లభా
నిరుపమకస్తూరీతిలక నిర్మలదివ్యముఖాంబుజాతసుం
దరవరశారదేందుకళధర్మవికీర్ణవిశాలఫాల వి
స్ఫురితనిజప్రభా॥ త్రి॥ 45

చ॥ అరదళితోత్పలాదిముకుళాంచితపత్రవిశాలలోచనా
వరరుచిదైత్యసద్గురువిభాసురమౌక్తికనాసికాంచితా
సురుచిరచంద్రకాంతమణిశోభితచారుకపోలయుగ్మభా
సురఘనగాత్రియో॥ త్రి॥ 46

చ॥ అరయవచఃప్రభావగణనాధికయోగిగణాధిసేవితా
నిరుపమచారుహాస్యఘననీలసరోజవికాసనేత్రి వి
స్ఫురితచరాచరప్రకటభూతవికీర్ణత్రిలోకనాయికా
సురుచిరగాత్రి యో॥ త్రి॥ 47

శా॥ ఆరక్తామలకాంతిపూరిత త్రినేత్రాఢాకినీ రూపిణీ
క్షీరాన్న ప్రియమానసాసురగణక్షేమంకరీ అమృతనా
మారాజద్ఘనశక్తిసంఘయుతఖట్వాంగాదిసర్వాయుధా
ధీరామమ్ములబ్రోవుమీ॥ త్రి॥ 48

చ॥ సమహితకాళరాత్రి ముఖశక్తియుతారుధిరాంతరస్థితా
విమలమహాక్షమాలధరవిశ్రుతదంష్ట్రికోజ్వాలాన్వితా
అమితభవోద్భవాఘచయహారిణిస్నిగ్ధమహాదనప్రియా
ప్రమథగణాదిసేవ్యపదరాకిణిరూపిణినీలవర్ణస
త్సుమసమగాత్రి యో॥ త్రి॥ 49

చ॥ పరమమణిప్రకాశఘనపంకజవాసినిభక్తరక్షకా
వరవదనత్రయాకలితభవ్యగుడాన్నవినోదినీమహా
దరపవిముఖ్యసంభరితడామరియాది పరీవృతాసదా
నిరుపమరక్తకాంతియుతనిర్మలలాకినిరూపధారిణీ
సురుచిరగాత్రి యో త్రిపురసుందరి శాంకరిసర్వపావనీ॥ 50

చ॥ అనుపమశూలముఖ్యవివిధాయుధసంయుత పీతవర్ణకాం
చనమధుప్రియసీవిపుంశాసనబంధినిశక్తిసంయుతా

ఘనదధిసంయుతాన్నప్రియశాకినిరూపిణి దుర్జనాళికిన్
సునిశితఖడ్గమా ॥ త ॥ 51

మ॥ అరయంగన్ ఘనపంచవక్త్రయుతమూలాధారపద్మాననా
నిరతాస్తోకమహాంకుశప్రహరణానిత్యాస్థిసంవాసితా
వరదాదిప్రియశక్తిసేవితఘనాభాషాకినీరూపిణీ
పురదైత్యాంతకి సర్వభక్తవరదాముద్గాదనప్రియనీ
స్థిరసామ్రాజ్యమొసంగుమీ ॥ త్రి ॥ ... 52

చ॥ సరసమణిప్రపూర్ణజలజాతనివాస షడాననా సదా
నిరుపమరక్తవర్ణయుత నిర్మలహాకినిరూపధారిణీ
అరయహరిద్రకాంతికలితాన్నసదాప్రియశుక్లవర్ణ శ్రీ
హరిహరసేవ్యమానపదహంసవతీముఖశక్తిసంయుతా
సురుచిరగాత్రిరమా ॥ త్రి ॥ 35

చ॥ సరససహస్రపత్రజలజాతనికేతనసర్వవర్ణ సుం
దరఘనదేహధారివివిధాన్నుధధారిణి సర్వతోముఖీ
నిరుపమశుక్లసంస్థితవినిర్మలసర్వపదాదనప్రియా
అరయగసర్వశక్తికలితాయతయాకినిరూపధారిణీ
సురచిరగాత్రిరమా ॥ త్రి ॥ 54

శా॥ సర్వవ్యాధినివారిణీసుజనవాసామృత్యుసంహారిణీ
సర్వైశ్వర్యయుతాత్రిలోకజననీ సర్వేశ్వరీశాంభవీ
సర్వప్రాభవపూర్ణదైత్యశమనీకామేశ్వరాంకస్థితా
శర్వాణీత్రిపురాంబికాపరశివా శాంతామహాశాంకరీ ॥ 55

శా॥ నిష్కామానిరుపప్లవా నిరుపమానేత్రీ నిరాలంబనా
నిష్క్రోధానిరుపాధికాగుణవతీ నిర్లేపనా నిర్దయా
నిష్కర్మాభవకర్మబంధశమనీ నిష్కారణా నిర్మదా
పుష్కాప్రియపురారి గర్వశమనీ శ్రీరామహాశాంకరీ ॥ 56

చ॥ సకలసురాసురప్రకర సంస్తవనీయ ఘనాత్మవైభవా
ప్రకటదురాత్మ దుష్టజన భంజనముఖ్యామగ దైత్యఖండనా
నికరభవాబ్ధితారిణి పినిర్మలనాక సుపర్వదాయినీ
సుఖవరదాయినీ ॥ త్రి ॥ 57

మ॥ హరనేత్రానల దగ్ధమన్మధ సుదేహప్రష్ఠదివ్యౌషధీ
వరవాక్సంభవకూటముఖ్య ఘనరూపాస్తోకవక్త్రాంబుజా
గురుకంఠాదికటిప్రదేశ విలసత్కూటస్వరూపా సదా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ ॥ త్రి ॥ ... 58

మ॥ సకలామోదతటిల్లతా సమరు చిష్షట్చక్రసంస్థాపితా
ప్రకటాస్తోకరుచిప్రకీలితసహస్రాంబుజారూఢ స
ర్వకళాపూర్ణకృపావిశేష నిజసద్భక్తావళీపాలనా
దికటాక్షంబులు నీవెకా ॥ త్రి ॥ 59

శా॥ భక్తాభీష్టఫలప్రదా సుజనసద్భక్తాభిగమ్యాస్వయం
వ్యక్తావ్యక్తనిజప్రభావనిజసద్భక్తాళిసౌభాగ్యదా
భక్తాళిప్రియభక్తివశ్యభవసంబంధాఘసంహారిణీ
భుక్తిన్ముక్తినొసంగుమీ త్రిపురసంపూజ్యామహాశాంకరీ ॥ 60

మ॥ కరహస్తాంగుళిసంభవోత్కట నఖోత్పన్నాదినారాయణా
కరసంఖ్యాదశరూపధారిణి మహాకామేశ్వరాస్త్రాగ్ని దు
ర్భరచండాసురదైత్యహంత్రి భువనప్రఖ్యాత సద్వైభవా
స్థిరసామ్రాజ్యముసంగుమీ ॥ త్రి ॥ ... 61

మ॥ వినసత్పర్వతరాజపుత్రి ఘనసద్వేదాంత వేద్యాచిదా
నలకుండోద్భవ సర్వదేవనివహానందన్మహావైభవా
కలిలోనైనను మిమ్మునమ్మితిని నిష్కాట్యముల్ జూపుచుల్
జలజాతానన బ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ ॥ 62

చ॥ విలసితసర్వమంత్రమయ వేదనివేదిత మంత్రరూపిణీ
సలలితసర్వయంత్రమయ శాశ్వతభాస్వర తంత్రరూపిణీ
పలువిధమంత్రమూలమయ భాసురయంత్రసురూపిణీ సదా
సులభవరప్రదా ॥ త్రి ॥ 63

మ॥ అతిపుణ్యాగమశుక్తిసంపుటని తాంతానంద సన్మౌక్తికా
కృతిసీమంతకృతారుణప్రభకనచ్ఛోభాంఘ్రిపంకేరుహాం
చితదూళిప్రకరప్రసార సుజనక్షేమంకరీ సర్వదా
శ్రితభక్తావనతత్పరా త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 64

మ॥ వరచంద్రాయుతమండలాంచిత మహాభాగాంతరస్థాయినీ
పురుషార్థప్రదభోగినీ భగవతీ ప్రార్ణాత్రిలోకేశ్వరీ
హరిపద్మోద్భవమానిసేవితపదాబ్జాబ్రహ్మకీటాత్మనీ
స్థిరసామ్రాజ్యముసంగుమీ త్రిపురహంత్రీసుందరీ శాంకరీ॥ 65

శా॥ పంచప్రేతమహాసనా నిరుపమాపంచాస్యపద్మాసనా
పంచబ్రహ్మసురూపిణీపరశివాప్రజ్ఞాన చిద్రూపిణీ
పంచాశద్ఘనపీఠనిత్యనిలయా ప్రజ్ఞాత్మికాసత్క్రియా
దంచద్భక్తపరాయణాపురహరారాధన్యామహాశాంకరీ॥ 66

శా॥ నిర్మోహానిరుపాధికాగుణవతీ నిర్వాణసౌఖ్యప్రదా
కర్మాకర్మఫలప్రదాయిని మహాకామేశ్వరాంకస్థితా
నిర్మానుష్యవనాధివాసినిసదా నిత్యాస్వభక్తాశ్రయా
ధర్మాధర్మవిచక్షణాపురహరా ధన్యామహాశాంకరీ॥ 67

చ॥ దశశతసంఖ్యపత్రయుత తామరపద్మనివాసినీ సుశో
డశకళపూర్ణచంద్రిక విడంబితసన్ముఖపంకజా సదా
కుశలవరప్రదాయినివికుంఠితదానవ దుష్టవాహినీ
సుశిరధరాశివా ॥ త్రి ॥ 68

చ॥ విలసితవాంఛితార్థఫల విశ్రుతసర్వసుఖప్రదాయినీ
సలలితభూతపాలన నిజాయతదివ్యకృపాలవాల యు
త్పలదళలోచనాభవవిపన్నసుభక్తసువర్గదాయినీ
సులలితగాత్రియో ॥ త్రి ॥ 69

శా॥ రాజేంద్రార్చితపాదపద్మయుగళా రాకేందుబింబాననా
రాజీవాక్షిరతిప్రియామదవతీ రామాప్రియాలంపటా
వాజీకృద్ద్విపషఖేంద్రవాహనసదా వర్ణాశ్రమస్థాపనా
తేజంబొప్పగఁబ్రోవుమీ ॥ త్రి ॥ ... 70

మ॥ భవతాపత్రయవహ్నితప్తనిజసద్భక్తాళిసచ్చంద్రికా
భువనాళిష్టచరాచరాత్మక మహాభూతావళీరక్షకా
కవితావాగమృతప్రియా భగవతీ కళ్యాణసంధాయినీ
త్రివిధాతీతగుణాశ్రయా ॥ త్రి ॥ ... 71

మ॥ కరుణాసాగర కామరూపవిలసత్కాదంబరీప్రియసీ
నిరవద్యానిరపాయినీ ప్రియకరీ నిష్కారణానిష్కళా
వరకామేశ్వరహృత్సరోరుహమధువ్రాతాశనేందిందిరా
స్థిరసామ్రాజ్యమొసంగుమీ ॥ త్రి ॥ ... 72

చ॥ వరశశిరేఖసంయుతవిభాసురనూత్నకిరీటధారిణీ
పరమగుణాంగనాజనవివక్షితపూర్ణమనోరథప్రదా
నిరుపమస్వీయసద్గమన నిందితమత్తమరాళశేఖరా
సురుచిరగాత్రి రమా ॥ త్రి ॥ 73

శా॥ అరయంగన్నిరహేతుకామలకృపాహ్లాదప్రపూర్ణాత్మ సు
స్థిరసామ్రాజ్యవిశేషసంయుతసదా చిద్రూపకానంద సుం
దరపంకేరుహమందిరానిరత సత్పద్మాటవీవాసినీ
స్థిరసామ్రాజ్యమొసంగుమీ ॥ త్రి ॥ ... 74

శా॥ జాగ్రత్స్వప్నసుషుప్తినాత్రివిధవస్థా సర్వసాక్షీవివే
కాగ్రాహ్యాత్మస్వభక్తసామజసువర్గప్రాప్తిసంధాయినీ
ఉగ్రోగ్రాహనమానపాపనిచయాద్యుచ్చాటనోద్యత్కృపా
వ్యగ్రశ్రీకలితప్రభావగణనాధాసుందరీ శాంకరీ॥ 75

చ॥ సలలితదక్షయాగముఖసర్వవినాశిని విష్ణుసోదరీ
విలసితశూలిభక్తజనవిశ్రుతబంధనివారిణీసదా
అలరుస్వకీయనామకసహస్రపరాయణభక్తపాళికిఁ
సులభవరప్రదా ॥ త్రి ॥ 76

ఉ॥ ప్రకటశౌర్యచండఘనభండనిశుంభసురారిభంజనీ
వ్యాకులతఁ ఘటించు మహిషాసురవీర్యనిషూదినీసదా
స్తోకమనీషమృత్యుభయ దుర్జనబాధనివారిణీశివా
శోకవినాశినీ ॥ త్రి ॥ 77

చ॥ అనిశముస్వీయభర్తృసుముఖాంబుజచింతనజన్మమృత్యుభం
జనఘనశోడశాక్షరప్రశస్తమహోత్తమమంత్రమధ్యగా
వినతసుభక్తపాలనవి విక్తకృపావిలసత్కటాక్ష స
త్సునిశితఖడ్గయో ॥ త్రి ॥ 78

చ॥ అనుపమరాజరాజనిరతార్చితపాదసరోజసర్వ స
జ్జననిజభక్తపాలనవిచక్షణభావననిత్యయౌవనా
వనచరరక్తజిహ్వాముఖభంజనదుష్టదురాత్మశిక్షణా
సునిశితగాత్రియో ॥ త్రి ॥ 79

మ॥ పునరావృత్తివిహీనబ్రహ్మపదవీభోగాదిసంధాయినీ
ఘనసంభావనమాత్రభక్తజనహృత్కళ్యాణదానిత్యయౌ
వనమాంగల్యసుమంగళా శుభకరీభక్తావనదీక్ష మే
దినికళ్యాణమొసంగుమీ ॥ త్రి ॥ ... 80

చ॥ సుమశరబాణసంకలితశోభధరేక్షుశరాసనామహో
త్తమఘనసృష్టిసంస్థితివిదారణకారణకార్యసంయుతా
అమలసుచక్రరాజఘనయంత్రనిరంతరవాసినీసదా
సుమనసమగాత్రియా ॥ త్రి ॥ 81

శా॥ సింజానాదిమణిప్రియానుమనసశ్రీదక్షిణామూర్తి వ్యా
త్కంజాతస్సుమనోజ్ఞపుష్పశరకోదండప్రభాపూరితా
పుంజీభూతయశస్సమూహవిలసద్భూమండలాశావళీ
సంజాతప్రతిభాయుమా త్రిపురభంజత్సుందరీశాంకరీ॥ 82

మ॥ అరయంగా రతిరాట్సహస్రవిలసద్వ్యామోహశారీరిణీ
పరమాస్తోకపవిత్రతారమణిలోపాముద్రసంపూజితా
పురుహూతాదిసురోత్తమప్రముఖసంపూర్ణార్చనాంఘ్రిద్వయీ
స్థిరసామ్రాజ్యమొసంగుమీ ॥ త్రి ॥ ... 83

మ॥ నయమొప్పంగనితాంతవిశ్రుతచిదానందప్రమోదాత్మ దు
ర్నయదుష్టాత్మసురారిభంజనసహస్రాంబుజాతస్థితా
ప్రియతాత్మప్రియరూపిణీవిమలసత్పద్మాటవీవాసినీ
ప్రియమేపారగబ్రోవుమీ ॥ త్రి ॥ ... 84

మ॥ తరణీరత్నసుకింకిణీకరశనాదామప్రభాపూర్ణ భా
స్వరమాణిక్యకిరీటరూపవిలసజ్జానుద్వయీరాజితా
వరమేరూత్తమశృంగమధ్యచలితాపద్మాటవీఖేలనా
శరదిందుప్రతిభాసమా త్రిపురభంజత్సుందరీశాంకరీ॥ 85

శా॥ ఐంకారీబుధరంజనీగురుమతీహైమాద్రిసత్పుత్రికా
హ్రీంకారీశ్రితమానిభక్తవరదా శ్రీపంచప్రేతాసనా
ఓంకారాంచితమంత్రరాజకలితా ఓఢ్యాణపీఠస్థితా
ఝ్రూంకారేణసురారిదుర్మదవినాశా సుందరీశాంకరీ॥ 86

శా॥ శాళీసర్వసురేంద్రమౌనిజన సత్కల్యాణసంధాయినీ
ఆళీబృందసమాననీలచికురవ్యాప్తోరుచూళీభరా
కేళీలోలసురారిదుష్టజనసంకీర్ణౌఘవిచ్ఛేదినీ
చాలామిమ్ములనమ్మితిన్ త్రిపురభంజత్సుందరీశాంకరీ॥ 87

శా॥ కామ్యాకామకళావ్వరూపవిలసత్కాదంబసూనప్రియా
సామ్యాతీతస్వకీయకార్యకలితాసర్వార్థసంధాయినీ
రమ్యారంజనిరాక్షసప్రహరణా రామారమాసేవితా
షామ్యాసత్ప్రియదాయినీ త్రిపురభంజత్సుందరీశాంకరీ॥ 88

శా॥ సర్వాత్మాసమలోష్టకాంచననిజేచ్ఛారూపధారీసదా
సర్వజ్ఞాఘనసృష్టిసంస్థితిలయశాబద్ధహృత్పంకజా
శర్వాత్మప్రతిపాదసర్వసుఖనిస్సందేహసంధాయినీ
గర్వాంచత్రిపురారిభంజనిమహాకాత్యాయినీశాంకరీ॥ 89

శా॥ కీర్తిప్రాభవనిందితేందుకిరణా క్లేశప్రభాభంజనా
మూర్తీభూతకృపాకటాక్షకలితాభూతావళీకష్టదు
ర్వార్తల్ శ్రోత్రపదస్థమైననుసదావారించిరక్షించి తే
అర్తత్రాణపరాయణాభువనగేయా సుందరీశాంకరీ॥ 90

శా॥ ధ్యానధ్యేయను రూపతాపసజనధ్యాతృస్వరూపామహా
భానువ్యాపితమండలస్థితమహాపద్మాసనా యోగినీ
దీనాలాపనుభక్తరక్షణకృపోద్దీర్ణప్రపూర్ణాత్మకా
శ్రీనారాయణసోదరీ త్రిపురహంత్రీ సుందరీ శాంకరీ॥ 91

శా॥ కామాక్షీ సుఖదాయినీ శుభకరీ కాదంబరీమంజరీ
ప్రేమా కామకళాస్వరూపవిలసచ్ఛ్రీశంకరార్ధాంగినీ
శ్యామాభావదనద్వయీ భగవతీ సద్భక్తకామప్రదా
ప్రేమ౯ మమ్ముల బ్రోవుమీ ॥ త్రి ॥ 92

శా॥ ఆజ్ఞాచక్రనివాసినీ నిరతబ్రహ్మాగ్రంధివిచ్ఛేదినీ
ప్రజ్ఞానాత్మసూపిణీ నిరతరుద్రగ్రంధివిచ్ఛేదినీ
సుజ్ఞానాసుఖదాయినీ నిరతవిష్ణుగ్రంధివిచ్ఛేదినీ
తజ్జ్ఞుల్ నిన్ను దలంతురో త్రిభువనాధారా మహా శాంకరీ॥ 93

శా॥ లీలాకల్పితసర్వభూతనిచయా క్లిష్టోరుబ్రహ్మాండ స
ద్గోళాతావకపూర్ణదివ్యకరుణాస్తోకప్రజాపాలనా
లోలత్వాఘనభూర్భువస్సువత్రయీ లోకాదిసంరక్షణల్
చాలా జేయుచునుంటివో త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 94

శా॥ సర్వవ్యాధినివారిణీ త్రిభువనాసక్తాపమృత్యుద్భవ
త్సర్వాస్తోకభయాపహారిణీ మహాదారిద్ర్యసంహారిణీ
నిర్విఘ్నంబుగ వాంచలన్నొసగినన్నే వేళ రక్షింపవే
సర్వార్థప్రతిపాదినీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ ॥ 95

శా॥ రాజీవానన రాజ్యలక్ష్మి ఘనసామ్రాజ్యప్రదసంధాయినీ
రాజీవాక్షి సురాజవల్లభ మహారాజాధిరాజేశ్వరీ
రాజత్పీఠనివేశితాశ్రితజనా రాజ్ఞీ రమాసేవితా
తేజంబొప్పఁగఁబ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 96

చ॥ ఘనవనితాగ్రగణ్యబహుకల్మషనాశిని విశ్వరూపిణీ
వినతసమస్తకాంతినివేశితగాత్రిపులోమజార్చితా
అనఘమడాననావిమలహంసవతీముఖశక్తిసంయుతా
సునిశితఖడ్గయో ॥ త్రి ॥ 97

ఉ॥ బంధురబర్బరాలకవిభాసురపంచముఖాబ్జసంయుతా
బంధవిమోచనీ సకలపాపవినాశిని పుణ్యకీర్తనీ
వందితసర్వలోకనిజభక్తసుమానసహంసికా సదా
సుందరగాత్రియో ॥ త్రి ॥ 98

శా॥ కాంతాకామకళాస్వరూపనిరతా కాశాంతరస్థాయినీ
కాంతాద్యోత్తమవిగ్రహావిపులసత్కాంత్యాతిరిక్తాకళా
క్రాంతాగర్వితకల్పనావిరహితా గంభీరగానప్రియా
శాంతామమ్ములఁబ్రోవుమీ త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 99

శా॥ సర్వోపాధివినిర్జితా మధుమతీసామ్రాజ్యదాయీ సదా
సర్వాస్తోకత్రిలోకమోహనకరీ సారస్వతీ సర్వగా
దుర్వారత్రిపురాదిదైత్యశమనీ దుష్టప్రజాభంజనీ
శర్వాణీ త్రిపురాంబికా త్రిపురభంజత్సుందరీ శాంకరీ॥ 100

ఉ॥ వందితసర్వభక్తమునివర్గసుమానససారసాంతరా
నందమిళిందరంజితసనాతనసర్వసుఖప్రదాయినీ
ఇందుకళాప్రికీరితమహేశ్వరహృజ్జలజాతమందిరా
సుందరగాత్రియో ॥ త్రి ॥ 101

చ॥ ధరధనధాన్యవర్ధినిసుధర్మవివర్ధినిశంభుమోహినీ
నిరుపమశర్మదాయినివినిర్మలనామపరాయణప్రియా
వరత్రిపురాంబికాసుజనవాంఛితదాయినివామకేశ్వరీ
సురుచిరగాత్రియో ॥ త్రి ॥ 102

చ॥ అనుపమతాపసోత్తమనిజాశ్రితభక్తవరప్రదాయినీ
వినమితపాకశాసనవివిక్తమనోరథసంప్రదాయినీ
ఘనఘనకాంతివిస్ఫురితకంధరశంభువరప్రదాయినీ
సునిశితఖడ్గమా ॥ త్రి ॥ 103

ఉ॥ లోకములోసువర్తనవిలుంఠనకారులునీమహత్వముఁ
ప్రాకటసత్కృపారసము భక్తులపాలనగానిలేక స
వ్యాకులచిత్తులై తవపదాంబుజసేవయొనర్ప లేరుగా
శోకవినాశినీ ॥ త్రి ॥ 104

మ॥ వరదానీదుసహస్రనామములునేపారాయణఁ జేయుచున్
వరముల్ వేడితినమ్మమృత్యుభయదుర్వ్యాధుల్ నివారించి స
త్వరమాయుర్ధనపుత్రపౌత్రులనుమిగాదఁ సర్వసౌభాగ్యముల్
స్థిరసామ్రాజ్యమొసంగుమీ త్రిపురహంత్రీసుందరీశాంకరీ॥ 105

ఉ॥ వందనముల్ ఘటింపుచును వాసిగ నీకును శూలికిన్ మహా
నందముతోడ మీ రయిన నామసహస్రపరాణప్రభన్
జెందితినమ్మ మామనవి జేకొని చక్కగ బ్రోవు మీశ్వరీ
సుందరగాత్రి యో ॥ త్రి ॥ 106

ఉ॥ నీదు సహస్రనామములు నిత్యము పాఠము సేయుచున్ మహా
హ్లాదముతోడ నీ స్మృతుపనాంబుజముల్ నెరనమ్మినాడ మా
మీదను మీదు సత్కృపలు మేళ్ళ సేయుచు బ్రోవు విష్ణు స
త్సోదరి సాధ్వియో ॥ త్రి ॥ 107

మ॥ అనిశంబున్ తవపాదసేవను మహాహ్లాదంబుతో సేయుచున్
వినయాస్తోకసు భక్తియుక్తుడనుచున్ వీక్షించి నాకవ్వడున్
జననీదుస్తరఘోరగర్భజఠరస్థానాధివాసంబులే
కనిరాఘాటసుఖప్రదానమును కళ్యాణమున్నిచ్చుచున్
ఘనసాయుజ్యమొసంగి బ్రోవుము ననున్ కాళీ త్రిపురసుందరీ॥ 108

ఉ॥ పొందుగ నీవు నీశ్వరుడు మోద మెలర్ప పురాణదంపతీ
బంధురబంధ బాంధవవిభాసుర దైవములంచు నమ్మితిన్
కొందర శేష దైవముల గొల్చుచునుందురు గాని మీకు స
ద్వందనపూజనార్చనల భక్తులవశ్యత నుందురంచు మీ
యందున నమ్మకంబును భయంబును భక్తియు గల్గియుండి యా
నంద మెలర్ప మీ వయిన నామసహస్రములన్ బఠింపుచున్
పొందుగ మీదు దివ్యకృపపూర్తిగ నొందుచు నేటికయినగా

నందగరాదై ననుభయప్రదమైనపైయైన వాంఛలన్
జెందుచు మీపదాబ్జములు సేవయొనర్చుచు మృత్యుబాధలన్
బొందకసంపదల్ గలిగిపూర్ణమనోరథముల్ జెలంగుచున్
సందియమేలపిమ్మటనుసద్గతిమీదగుసన్నిధానమున్
జెందగవచ్చునంచుమిముజేరితినమ్మమహేశ్వరీసదా
సుందరగాత్రియో త్రిపురసుందరిశాంకరిసర్వపావనీ॥ 109

ఇది శ్రీమత్పెద్దాపురనివాస విశ్వేశ్వరకృపాసమాసాదిత సంస్కృతాంధ్రోభయభాషాకవిత్వరచనాసామర్థ్య (ఆసప్తపూరుషప్రాప్తవశ్యనయప్రభూత్వమ సద్గౌరవోచితులును) ఇత్యాది బిరుదాంకిత చిల్లాన్వయపయః పారావార రాకాసుధాకరాప స్తంభసూత్రకౌండిన్యసగోత్ర పవిత్ర (పగటిదివిటీబిరుపండితుండు) ఇత్యాదిబిరుదాంకిత వేంకటకవీంద్ర ప్రపౌత్రపండిత కవిరాడ్విభాసురుండు ఇత్యాదిబిరుదాంకిత రామకవిశ్రేష్ఠపౌత్ర పురాణప్రబూత్తమదత్త (కవిరాడ్బహాదరు) ఇత్యాది బిరుదాంకిత కామకవిరాడ్బహాదరుపుత్రసుకవిజనవిధేయ వేంకటరామ నామధేయ ప్రణీతంబైన త్రిపురసుందరీశతకము సంపూర్ణం.

Sree Savitri Press, Cocanada.